RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 2-7 - 2024 పేజీలు : 6

Digital Edition

## అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ హైదరాబాద్



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగానికి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అనుగుణంగా వ్యవస్థాగత మార్పులతో పాటు, బాధ్యతల పంపిణీ జరగాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో సోమవారం సాయంత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్ఎండీఏ, మూసీ డెవెలప్మెంట్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భౌగోళిక పరిధిని విస్తరించనున్న దృష్ట్యా విపత్తుల నిర్వహణ విభాగం పరిధిని కూడా అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఇకపై ఈ విభాగాన్ని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) అని పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డీఐజీ స్థాయి అధికారి ఈ విభాగానికి డైరెక్టర్గా, ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, సిటీ ట్రాఫిక్, వివిధ విభాగాల నుంచి ప్రత్యేక టీమ్లు ఈ విభాగంలో నియమించాలని సూచించారు. కేవలం వరదలు, ప్రమాదాలు సంభవించినప్పుడే కాకుండా ఇకపై విపత్తుల నిర్వహణ విభాగం సిటీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా పునర్వవస్థీకరణ జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలన్నింటిలో హైడ్రా క్రియాశీలంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దాదాపు రెండు వేల కిలోమీటర్ల జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చెర్వులు, కుంటలను పరిరక్షించటం, సిటీలోని నాలాలు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగమే చేపట్టాలని నిర్ణయించారు. దీంతో పాటు హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వ్యవహారాలన్నింటిలోనూ ఈ విభాగం సేవలను అందిస్తుంది. అందుకు వీలుగా ఈ విభాగం పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది, విధులు, నిధుల కేటాయింపు, బాధ్యతలపై ముసాయిదా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.

మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. హైదరాబాద్ సిటీలోని చారిత్రక ప్రాధాన్యమున్న కట్టడాలు, శిథిలమైన నిర్మాణాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. సిటీ లైబ్రరీ, చార్మినార్ సమీపంలోని ఆయుర్వేద హాస్పిటల్, నిజామిమా అబ్జర్వేటరీ, గుడిమల్కాపూర్ కోనేరు లాంటి వివిధ చారిత్రక ప్రదేశాలపై జీహెచ్ఎంసీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ను ప్రదర్శించింది. వాటిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న వివిధ మార్గాలను అన్వేషించాలని సీఎం సూచించారు. వీటిలో మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో అనుసంధానం చేసేందుకు వీలైన వాటిని గుర్తించి, అందులోనే జోడించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ అడ్మినిస్టేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, జీహెచ్ఎంసీ విజిలెన్స్ విపత్తు నిర్వహణ కమిషనర్ ఏవీ రంగనాథ్, హైదరాబాద్ వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.





## దమ్ముంటే మళ్ళీ గెలిపించుకోండి



మన సాక్షి గొంతుక డెస్క్:

పార్టీ మారిన నేతల తో రాజీనామా చేయించిదమ్ముంటేమళ్ళీగెలిపించుకోవాల నికేటీఆర్అన్నారు. రాజకీ యాల్లో నీచ సంస్కృతిని దేశంలో సృష్టించించే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు దుయ్యబ ట్టారు. 1970 ప్రాంతంలో హర్యానాలో గెలిచిన ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపజేసి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈ సంస్కృతికి నాంది పలికారని గుర్తుచేశారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి నోటీసులు ఇవ్వండి మంత్రి కోమటిరెడ్డి



మన సాక్షి గొంతుక /నల్లగొండ జిల్లా :-

నల్గొండ పట్టణంలో అను మతి లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన బిఆర్ ఎస్ జిల్లా కార్యాలయంపై కలెక్టర్ చర్యలు తీసుకోవా లని మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. 100 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో పర్మిషన్స్ లేకుండా పార్టీ కార్యాలయం ఎలా నిర్మిస్తారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడు సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే సవాలక్ష రూల్స్ పెట్టే...100 కోట్ల ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా పార్టీ ఆఫీస్ కడుతుంటే ఏం చేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. అనుమతుల్లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వ్యవహారాన్ని మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి సూచించారు మంత్రి కోమటిరెడ్డి...

## నేడు ఢిల్లీకి , సీఎం, డిప్యూటీ సీఎం



మన సాక్షి గొంతుక డెస్క్:


హస్తం శ్రేణుల్లో ఉత్కంఠ రేపుతోన్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్లుగా అత్యంత విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. మంత్రి వర్గంలో కొత్తగా ఎవరెవరిని తీసుకోవాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు పూర్తి అయినట్లుగా సమాచారం. మంత్రి పదవుల కేటాయింపుపై అనేక సార్లు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీపాదాస్ మునతో చర్చలు, మంతనాలు, సమాలోచనలు చేసిన ఏఐసీసీ పెద్దలు.. ఎట్టకేలకు ఆ పదవులకు అర్హులను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఆషాడం లోపే మంత్రివర్గ విస్తరణను పూర్తి చేయాలనే గట్టి పట్టుదలతో ఉంది. ఈ నెల 6న ఆషాఢ మాసం ప్రారంభంకానున్న నేపథ్యంలో అంతకు ముందే మంత్రివర్గ విస్తరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నట్లుగా సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు, డిప్యూటీ సీఎంలను ఢిల్లీకి రావాలని ఆదేశించినట్లుగా అత్యంత విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

వెళ్లనున్న ఇరువురు నేతలు.. మంత్రివర్గ తుది జాబితాపై ఏఐసీసీ అగ్రనేతలతో చర్చించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికీ అవకాశం వస్తుందోననే చర్చ ఆసక్తి రేపుతోంది. క్షేత్రస్థాయిలో వ్యతిరేకత, అసంతృప్తి రాకుండా మంత్రివర్గాన్ని విస్తరించాలని నిర్ణయించిన ఏఐసీసీ ఆచితూచి జాబితాను సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచిన ఎమ్మెల్యేలు దానం వాగేందర్, తెల్లం వెంకట్రావ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సంజయ్ కుమార్, కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే మంత్రి పదవి హామీతోనే ఆయా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారంటూ అధికార పార్టీలోనే తీవ్ర చర్చ సాగింది. మొన్నటి వరకు దీనిపై క్లారిటీ ఇవ్వని సీఎం రేవంత్ రెడ్డి మూడు నాలుగు రోజుల క్రితం ఢిల్లీలోనే దీనిపై స్పష్టత ఇచ్చారు.

## 6న కలుద్దాం

### మీటింగ్ పెట్టండి.. మీ దగ్గరికే వస్తా





### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ

మన సాక్షి గొంతుక డెస్క్:

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలు గా విడిపోయాక ఏర్పడ్డ విభజన సమస్యలను పరిష్క రించుకోవడం కోసం లేఖ రాస్తున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రయోజనం కోసం విభజన సమస్యల పరిష్కా రం దిశగా సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. తద్వారా విభజన సమస్యలపై చర్చిం చుకుందామని.. పొరుగు రాష్ట్రాలుగా పరస్పర సహకా రాలు అందించుకుందామని చంద్రబాబు తెలిపారు. "తనదైన ముద్ర వేస్తూ పరిపాలన సాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు.మీ చిత్తశుద్ధి, నాయకత్వ పటిమ తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయి. తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్న మనం రెండు రాష్ట్రాల సమగ్ర, సుస్థిర అభివృద్ధి కోసం పరస్పరం సహకారం అందించుకోవాలి. ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు గడిచాయి. పునర్విభజన చట్టం ప్రకారం ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉండగా అవన్నీ ఇంకా పెండింగ్లోనే ఉండి పోయాయి. వాటి కారణంగా మన రెండు రాష్ట్రాల్లో సంక్షేమం, ఇతర అంశాలకు అడ్డంకిగా మారుతోంది. వీటన్నింటిని మనం కూర్చొని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది.

## మాట ఇచ్చా.. నెరవేర్చా

### పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు

మన సాక్షి గొంతుక డెస్క్:

పేదల జీవితాల్లో వెలుగును నింపడమే నిజమైన సంక్షేమం. కేవలం డబ్బులు ఇవ్వడం కాదు. జీవన ప్రమాణాలు పెంచడమే నా లక్ష్యం. మేం పెత్తందారులం కాము, ప్రజా సేవకులుగానే ఉంటాం. ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటా. మీ జీవితాలు మారుస్తా. మళ్లీ 1995 నాటి సీఎం బాబును చూస్తారు. చిత్తుచిత్తుగా ఓడినా వైసీపీ బుద్ధి మారలేదు. ఇంకా ఫేక్ ప్రచారాలనే నమ్ముకుంటున్నది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఒకే నెలలో పెన్షన్లకు రూ.4.408 కోట్లు ఖర్చు చేయడం చరిత్రాత్మకమని, ఇంతకంటే శుభదినం మరొకటి లేదన్నారు. మంగళగిరి నియోజకవర్గం, పెనుమాకలోని ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబే లబ్దిదారులకు పింఛన్లు అందించారు. లబ్ధిదారుడు బాణావత్ పాములు నాయక్ కుటుంబానికి మొదటగా పెన్షన్ అందించారు. నాయక్ కూతురు ఇస్లావతి బాయికి వితంతు పెన్షన్, పాములు నాయకక్కు వృద్ధాప్య పెన్షన్, భార్య సీతా బాయికి రాజధాని పరిధిలో భూమిలేని వారికి ఇచ్చే వ్యవసాయ కూలీ పెన్షను అందించారు.



## హెూం మంత్రి పదవి గా సీతక్క?



మన సాక్షి గొంతుక డెస్క్:

త్వరలోనే మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉందని మంత్రి దామోదర రాజనర్సింహపేర్కొన్నారు.మినిస్టర్స్ క్వార్టర్స్?లోని తన నివాసంలో ఇష్టాగోష్టిగా మాట్లాడిన మంత్రి, ఐదారుగురికి కొత్తగా మంత్రివర్గంలో చోటు దక్కనుందన్నారు. శాఖల మార్పులకు సైతం అవకాశం ఉందన్న ఆయన, కీలకమైన హెూం మంత్రి పదవి ప్రస్తుతం మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న సీతక్కకు ఇచ్చే అవకాశం ఉందన్నారు.

మంత్రివర్గంలో కుల సమీకరణాల ఆధారంగా ఓ ముదిరాజ్?కు, రెడ్డికి సైతం స్థానం ఉంటుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం ఉంటుందన్న దామోదర, హైదరాబాద్ నుంచి దానం నాగేందర్?కు చోటు కల్పించే ఆస్కారం ఉందన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మరొకరికి చోటు దక్కనున్నట్టు పేర్కొన్నారు. పార్టీలు మారిన వారికి మంత్రివర్గంలో చోటు ఇవ్వొద్దనుకున్నప్పటికీ, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బయట నుంచి వచ్చిన వారికి సైతం మంత్రి వర్గంలో చోటు దక్కనుందనిస్పష్టం చేశారు. ఈ నెల 7లోపు మంత్రివర్గ విస్తరణ: ఇటీవల 5 రోజుల పాటు దిల్లీలో మకాం వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, కాంగ్రెస్ పెద్దలతో వరుస భేటీలు జరిపారు. నూతన పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, మంత్రి మండలి విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం గవర్నర్?తో సీఎం భేటీలోనూ కేబినెట్? విస్తరణపైనే చర్చించినట్లు పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం. ఈ నెల 7 తర్వాత ఆషాఢ మాసం వస్తుండటంతో అంతకు ముందే ప్రమాణ స్వీకారం చేయాలన్న భావనతో పార్టీ వర్గాలు ఉన్నాయి. రేవంత్? దిల్లీ పర్యటనలో ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, మంత్రివర్గ విస్తరణకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించి ఉంటే గవర్నర్ వద్ద సీఎం ఇదే అంశం చర్చించి ఉండొచ్చని తెలుస్తోంది.

# వైద్యసేవలు ఏంతో గొప్పవి.



మహ్మద్.అబ్దుల్ కూషావలి అధ్యక్షులు టి.ఎస్.మే.స.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

తెలంగాణ మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియెషన్ టి.ఎస్.మే.స. జనగాం జిల్లా శాఖ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మహ్మద్.అబ్దుల్ మొయిజ్ సీఈవో ఇండో అమెరికన్ హాస్పిటల్ మలక్ పేట, హైదరాబాద్ ని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టి.ఎస్.మెసా అధ్యక్షులు మహ్మద్ అంకుషావలి మాట్లాడుతు వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని , వైద్యుడు దైవంతొ సమానమని అన్నారు, డాక్టర్స్ డే సందర్భంగా మహ్మద్ అబ్దుల్ మొఇజ్ గారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. డాక్టరు మొఇజ్ , ప్రతీ నెల చివరి ఆదివారం రోజున జనగాం జిల్లాలొ గుండ్లగడ్డలొ ఉచితంగా వైద్యసేవలు అందిస్తు , ఉచితంగా మందులు కూడా ఇస్తున్నారని అన్నారు. డాక్టరు అబ్దుల్ మొఇజ్ , క్రిటికల్ కేర్ సర్వీసెస్ ఫర్ ఆక్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ సర్వీస్లు అందిస్తున్నందు వలన కమిషనర్ అఫ్ పోలిస్ హైదరాబాద్ వారు అవార్డు కూడ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంత గొప్ప వైధ్యుడిని సన్మానించడం అనందంగా ఉందన్నారు, 28వ వార్డ్ కౌన్సిలర్ మహ్మద్.సమద్ మాట్లాడుతు డాక్టరు మొఇజ్ సేవలను కొనియాడారు. మైనారిటీ ఉద్యోగులు సంఘం డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించాడం సంతోషమని ఈ సందర్భంగా మైనారిటీ ఉద్యోగాల సంఘాన్ని అభినందనండించారు, ఈ కార్యక్రమంలోమహ్మద్.మతీన్ అతర్ , మహ్మద్.జలీల్, మహ్మద్. హాఫీజ్, ఎండి. అర్షద్ , ఎండి. రోషన్ , డాక్టరు రహీమ్ రమీష్ , ఎండి.అలీమ్ , ఎండి.అజ్మత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు పై దృష్టి సారించాలి

ప్రజావాణిలో వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజల నుండి 197దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి



పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజావాణి లో వివిధ సమస్యలపై ప్రజలు అందిన దరఖాస్తులు స్వీకరించి పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రధాన ధ్యేయమని తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని లేనిపక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయాలని అన్నారు

ఈరోజు ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు-53, 2%దీఎఖ%-17, పింఛన్లు 36,ఉపాధి ఉద్యోగ అవకాశాలు-05

ఇతర సమస్యలు-96 మొత్తం- 197 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

జనగామ జిల్లా లోని టెంపరరీ డ్రైవర్లసౌకర్యార్థంమహమ్మద్ యూసుఫ్ ఖాన్గారిజ్ఞాపకార్ధంవారికుమారులుమహమ్మద్దబీర్,జఫీద్లుబెంచీలుఅందచేశారు. ఈసందర్భంగావారినిజనగామటెంపరరీడ్రైవర్లుశాలువాతోసన్మానంచేశారు. ఈకార్యక్రమంలోహరీష్,అజ్మత్ ఖాన్,అనిల్కుమార్,నరేష్నాగరాజు,రాజు,వీరాస్వామి,మున్న,శేఖర్,తదితరుల పాల్గొన్నారు.

మనసాక్షిగొంతుకప్రతినిధి/జనగామ:



# నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

-దుర్గం సంతోష్ (డీఎస్ నేత) నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మన సాక్షి గొంతుక, జూలై 01. (చెన్నూర్)



చెన్నూర్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతకానీ మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఎంపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మరియు నామినేటెడ్ పదవుల్లో రాజ్యసభ ఎమ్మెల్సీ వంటి పదవుల్లో మా నేతకాని కులస్తులకు అవకాశం కల్పించాలని స్థానిక విలేకరుల సమావేశంలో నేతకాని యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్ (డీఎస్) నేత కోరారు.అలాగే మా నేతకాని సోదరులు సాగు చేసుకున్నటువంటి పొడు భూములకు హక్కు పత్రం కల్పించి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది.

# అంబేద్కర్ చౌరస్తాలో

## బిఆర్ఎస్నాయకులధర్నా,రాస్తారోకో



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అరెస్టుకు నిరసనగా జనగామ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి,రాస్తారోకో తో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఉద్యోగ సమస్యలు,ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేయాలని గత 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులు మోతిలాల్ నాయక్ కు సంఘీభావం తెలపడానికి వెళ్లిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిఇస్తున్నామన్నారు..ఇప్పటికైనా పల్లా ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గోరు బోలి లంబాడీల భాషను

## ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

లంబాడి భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని సోమవారం ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో తలపెట్టిన గోరు బంజారా జాతీయ సమ్మేళనం ను ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై ఒకటో తేదీ నుండి దేశ వ్యాప్త మహెూద్యమానికి బంజారాలను సన్నద్ధం చేయడం కోసం జనగామలో సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ ఏరియాలో రెండో వార్డ్ కౌన్సిలర్ వాంకుడోత్ వనిత అధ్యక్షత వహించగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజ్మీర స్వామి నాయక్ జండా ఆవిష్కరణ చేశారు.అనంతరం జనగామ జిల్లా నుండి వివిధ మండలాల నుండి లంబాడి గిరిజన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భారీ ఎత్తున జాతీయ సమ్మేళనం తరలి వెళ్ళారు.భారతదేశంలో 15 రాష్ట్రాలలో 20 కోట్ల మంది బంజారాలు వివిధ పేర్లతో పిలువబడుతూ సంస్కృతి సాంప్రదాయం వేషధారణ భాష ఒకటే కలిగి ఉన్నదని కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం లంబాడి బంజారా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో దాదాపుగా 60 నుండి 70 వేల మంది గిరిజనులు జీవనం సాగిస్తున్నారని గిరిజనులకు పరిపాలన సౌలభ్యం కొరకు గిరిజన సంబంధిత ఆఫీసును మరియ డి. ట.డబ్ల్యా.ఓ,ఎటిడబ్ల్యా.ఒ ట్రైబల్ సంబంధిత ఆఫీసర్లను నియమించాలని కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోతు రాంకోటి నాయక్,రాష్ట్ర నాయకులు దేవరాయి ఎల్లయ్య,గుగులోతు మధు,అవినాష్ నాయక్,తిరుపతి మధు,అజయ్ నాయక్ ,ననావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



# హరీష్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామంలో దివంగత హరీష్ రెడ్డి సంతాప సభ నిర్వహించారు.పూర్వ విద్యార్థి 1989-90 బ్యాచ్ విద్యార్థి అకాల మరణంతో మిత్ర బృందంలో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.మంచి క్రీడా స్ఫూర్తి కలిగి యువతకు స్ఫూర్తినిస్తూ వస్తున్న సామాజిక కార్యకర్త కోడూరు హరీష్ రెడ్డి అకాల మరణం చెందగా సోమవారం గ్రామ యువత పూర్వ విద్యార్థుల బృందం సంతాప సభను నిర్వహించగా ప్రజా ప్రతినిధులు యువజన యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని హరీష్ రెడ్డి సేవలను కొనియాడారు.గ్రామంలో క్రీడా నైపుణ్యం ప్రదర్శించే క్రీడాకారులకు విద్యలో ఉన్నత ప్రతిభను రాణించే విద్యార్థులకు హరీష్ రెడ్డి పేరిట స్మారక పురస్కారాలు ఇవ్వదలుస్తున్నట్టు మిత్రబృందం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం,ఎంపీటీసీ మూల రవి,యువజన నాయకులు అయిలా సోమ నరసింహ చారి,ప్రజా కళాకారుడు గొలుసుల ఎల్లయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు గోదల వంశీధర్ రెడ్డి,కాలూరి రమేష్,మదన్ మోహన్, ఉదయభాను,మల్యాల వేణు,వెంకన్న,యాట శ్రీనివాస్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారికి, నేతకానీ మహర్ సంక్షేమ సంఘం విన్నపం



మనసాక్షి గొంతుక, జూలై 01. (చెన్నూర్)

మంచిర్యాల జిల్లా కలెక్టర్ ద్వారా నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ. తెలంగాణ రాష్ట్ర నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు లో.రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు.2024 లోక్ సభ ఎన్నికల సమయంలో నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని.మీరు మాకు మాట ఇచ్చారు.ప్రస్తుతము ఎవరిని అడుగకుండానే తెలంగాణలో 16 సామాజిక వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన సంగతి విధితమే.కావున



ముఖ్యమంత్రి గారు,మంచి మనసున్న మహనీయులు. మీరు మాకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే.1.నేతకని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్ కేటాయింపులో 1000 కోట్లు నిధులు కేటాయించాలి.2.హైదరాబాద్ వేదికగా నేతకాని కుల భవనం 5- ఎకరాల స్థలం కేటాయించి,10 కోట్ల నిధులతో వెంటనే నిర్మించాలి.3.నేతకాని సామాజిక వర్గాన్ని గుర్తించి నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించాలి.4.పోడు వ్యవసాయం చేస్తున్న మా నేతకాని సామాజిక వర్గానికి,వెంటనే పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి.5.నేతకాని కులస్తుల ప్రత్యేక పండుగలు,పొలాల అమావాస్య,మరియు దీపావళి బతుకమ్మ ఉత్సవాలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి, 3 రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలి.మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారి ద్వారా మా యొక్క విజ్ఞాపనను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగలరని, మనస్ఫూర్తిగా కలెక్టర్ గారిని ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో గోళ్ల రాజమలు రాష్ట్ర అధికార ప్రతినిధి,కళలి నర్సయ్య రాష్ట్ర ఉపధ్యక్షుకు,గోమాస రాజాం రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర యువజన అధ్యక్షులు అనపర్తి యువరాజ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్,రాష్ట్ర నాయకులు పెరుగు తిరుపతి,సల్లూరి మహేష్ ,కొండగొర్ల శ్రీనివాస్,

కళలి భీమయ్యా,రమాటేంకి రాజా లింగు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

దేశ సమగ్రతకు,పురోగాభివృద్ధికి పాటుపడిన మహనీయులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సమాజంలో డాక్టర్ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు అధ్యక్షత వహించగా అధ్యాపకులు వెంకటేశ్వర్లు,మధు,సుమంత్, లక్ష్మయ్య, సోమేశ్వర చారి, నాజియా సుల్తానా,స్టాఫ్ నర్స్ పావని,డిప్యూటీ వార్డెన్ సల్మాన్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మకుంటలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం చేయాలి



కలెక్టర్ కు కళా సాహిత్య సంస్థ వినతిపత్రం

సానుకూలంగా స్పందించిన కలెక్టర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (జూలై 1):

జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో కళా,సాహిత్య,ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణ కోసం ఒపెన్ ఎయిర్ థియేటర్ (ఆరు బయటి కళావేదిక) నిర్మాణం చేయాలని కోరుతూ జనగామ జిల్లా కలక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు సోమవారం ప్రజావాణిలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.జనగామ జిల్లా అనేక రకాల కళలకు సాహిత్యానికి ప్రసిద్ధిచెందిన చైతన్యాల పురిటిగడ్డలో అరు బయటి కళావేదిక నిర్మాణం ఎంతో అవశ్యం అని,ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్మాణం ఎర్పాటు చేసి కళా,సాహిత్య రంగాలను ప్రోత్సాహించాలని వినతిపత్రంలో కోరారు. బతుకమ్మకుంటలో కళా వేదిక నిర్మాణం కోసం 25 కళా,సాహిత్య సంస్థలు మద్దతు ప్రకటించాయి.ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు కవులు,కళాకారులు తెలిపారు.వినతిపత్రం సమర్పించినవారిలో కవులు కళాకారులు ఐక్యవేదిక జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం, అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్,పోతన సాహిత్య కళావేదిక మాన్యపు భుజేందర్,తెలంగాణ రచయితల వేదిక చీటూరు నర్సింహులు, మ్యాజిక్ అసోసియేషన్ కొదిరిపాక ఆనంద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కన్నారపు శివశంకర్,జెఎస్కే ట్యూన్స్ చిలుమోజు సాయికిరణ్,

సాంస్కృతిక సేన గుగ్గిల్ల నర్సయ్య, చిలుమోజు దక్షిణామూర్తి,పెట్లోజు సోమేశ్వరాచారి,డాక్టర్ వేముల సదానందం,పొట్టబత్తిని భాస్కర్, గద్దం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన జులై 4 న దొడ్డి కొమురయ్య వర్థంతి ఘనంగా నిర్వహించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమీటి,జనగామ జిల్లా కేంద్రంలోని బీరప్ప గుడి అవరణ లో జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య,అన్న దొడ్డి మల్లయ్య లు భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం గ్రామ గ్రామన ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తున్న క్రమంలో దేవరుప్పుల మండలంలోని కడవేండి గ్రామంలో గొర్రెల కాపరి కుటుంబంలో జన్మ%శీ%చి దేశానికే ఆదర్శంగా నిలిచి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కమ్యూనిస్ట్ లతో కుడి పోరాటం చేస్తున్నా క్రమంలో కడవేండి గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న వారి పైన దొరల గుండాల చేతిలో కాల్పులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 1946 లో మరణించినప్పటి నుండి గొల్లకురుమలు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (%+వీూ%) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.కావున ప్రతి గ్రామంలో ఈనెల జులై 4 న గురువారం రోజున దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండ వెంకటయ్య,మేకల మల్లేశం,జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు,జనగాం టౌన్ అధ్యక్షులు ఉలిగిల్లా చంద్రయ్య,ఇంటే శ్రీనివాస్, బొల్లరాజు,కేమీడి ఉపేందర్,రెవిల్లి రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు పై ప్రజాభిప్రాయ సేకరణ



మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:

మండల పరిధిలోని పెంబర్తి గ్రామ రైతు వేదిక క్లస్టర్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బంధు పథకం అమలు చేయాలని రైతులతో ముఖాముఖి చర్చలు జరిగాయి.పలువురు ఆసక్తికరమైన విషయాలుచేశారు.పది ఎకరాలకు పైగా ఉన్న ప్రతి కుటుంబానికి రైతు బంధు ఇవ్వద్దని,పది ఎకరాల లోపు భూమిప్రతి కుటుంబానికి రైతు బంధు పథకంవర్తింపుచేయాలనిఅధికారులకుతెలియజేశారు.ఒకే కుటుంబానికి యాభై ఎకరాలు ఉన్నప్పటికీ కేవలం పది ఎకరాల భూమికిరైతుబంధుఇవ్వాలసూచించారు.రాళ్ళు,మట్టి గడ్డలకు,భీడు భూములకుసేద్యం చేసే ప్రతి పది ఎకరాల భూమి లోపు రైతులకు రైతు బంధు ఇవ్వాలని కోరగా,కొందరు 5 ఎకరాల లోపు సాగు భూమికే రైతు బంధు ఇవ్వాలని,ఐటి పన్ను కట్టే వారికి రైతు బంధు ఇవ్వొద్దని,ఎంపీలు,ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లకు ఇవ్వొద్దని కొందరు రైతులు కోరారుఈ కార్యక్రమంలో డి.ఎ.ఓ వినోద్ కుమార్,యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,అసిస్టాంట్రిజిస్ట్రార్వేణుగోపాల్,పాక్స్ సీఈఓరామ్మోహన్,ఛైర్మన్మహేందర్ రెడ్డి,ఎఇఓ మంజుల,సంఘం డైరెక్టర్లుగ్రామ రైతులు మరియు జనగామ మండల రైతులు పాల్గొనడం జరిగింది.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:


ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పని సరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు.కొన్ని దరఖాస్తు లను



తక్షణమే పరిష్కరిస్తూ...మరికొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు జారిచేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో అందించిన కొన్ని దరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి.పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన ఒడిశాల ఐలయ్య 66 ఏండ్ల వయసు ఉన్నందున ఏ పని చేసుకోలేక పోతున్నానని,తనకు పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు అందించారు.నర్మెట్ట మండలానికి చెందిన ఏదునూరి తేజస్విని తల్లితండ్రులు దరఖాస్తు అందిస్తూ తమ కూతురు దివ్యాంగురాలని మాటలు రావని, నడవలేదని పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.చిల్పూర్ మండలం మల్కాపూర్ కు చెందిన భాగం యాదగిరి దరఖాస్తు అందిస్తూ కాళ్లు పనిచేయ నందున జీవనోపాధి కష్టతరమవుతున్నదని తనకు దివ్యాంగు పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరె కొమరయ్య దరఖాస్తు అందిస్తూ తన తండ్రి ఆస్తి 8 ఎకరాలలో 4 ఎకరాలు తనకు భాగం ఇవ్వకుండా అన్న ఆరే ఉప్పలయ్య ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తనకు న్యాయం చెయ్యాలని కోరారు.తరిగొప్పుల మండలం నరసింహపురంకు చెందిన మునిగంటి కేదారి తన దరఖాస్తు అందిస్తూ తాము మొదటి తల్లి సంతానమని తమ తండ్రి రెండవ వివాహం చేసుకొని చనిపోయారని తండ్రి పేరున ఉన్న ఎకరం పొలం తమ మరుతల్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాక విక్రయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని తమకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.జనగామ జిల్లా కేంద్రంలోని గీతా నగర్ కు చెందిన వంగ కరుణాకర్ రెడ్డి దివ్యాంగు పింఛన్ కొరకు స్లాట్ బుక్ లో సాంకేతిక కారణంల చేత ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ గ్రీవెన్స్ డే లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న,జడ్పీ సీఈవో అనిల్ కుమార్,డిఆర్డిఓ మొగులప్ప,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుల పట్టివేత





మన సాక్షి గొంతుక/ న్యూస్ పాపన్నపేట

జూన్ 24 న రాత్రి 12గంటల ప్రాంతంలో పాపన్నపేటలో వీరభద్ర కిరాణా దుకాణం గోడకు రంధ్రం వేసి అందులో ఉన్న నగదు,బంగారం చోరికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి సోమవారం రిమాండ్ కు తరలించారు.మెదక్ రూరల్ సీఐ కేశవులు,ఎస్ఐ నరేష్ కథనం మేరకు..టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండాకు చెందిన దేవసోత్ రాజు అలియాస్ బట్టు,దేవసోత్ రాజులు అపుడపుడు చోరీలకు పాల్పడేవారు.ముందుగా అనుకున్న పథకంలో భాగంగా గత నెల24న రాత్రి 12గంటల ప్రాంతంలో పాపన్నపేటలో ఉన్న వీరభద్ర కిరణాం వెనుక గోడకు వెంట తెచ్చుకున్న గునపంతో తవ్వి కన్నం వేశారు.దేవసొత్ రాజు బయట గస్తీ కాస్తుండగా ఇంకో వ్యక్తి రాజు అలియాస్ బట్టు కన్నం నుండి దుకాణం లోపలికి ప్రవేశించాడు.ముందుగా గునపంతో దుకాణంలో ఉన్న నగదు కౌంటరుని ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు,బంగారం,వెండి వస్తువులను,ఎల్ఈడి టీవీ,డీవీఆర్ దొంగిలించారు.వారి వెంట తెచ్చుకున్న గునపాన్ని,బ్లూటూత్ ఇయర్ ఫోన్ ని దుకాణంలోనే వదిలేసి వెళ్లి పోయాడు.అనంతరం ఇద్దరు కలిసి చోరీ చేసిన వస్తువులతో నడుచుకుంటూ ఇంటికి వెళ్లి పోయారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.సీసీ కెమెరాల రికార్డు,ఘటనా స్థలంలో లభ్యమైన నిందితుడి బ్లూటూత్ ఇయర్ ఫోన్ ద్వారా,డీవీఆర్ ద్వారా ఇద్దరిని నిందితులుగా గుర్తుంచి వారి ఇంటి వద్ద సోమవారం ఉదయం అరెస్టు చేసి విచారించి వారి వద్ద నుండి పదిన్నర తులాల బంగారు నగలు,రెండు తులాల వెండి నాణేలు,రూ.14వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.వారిని సోమవారం రిమాండ్ కు తరలించినట్లు సీఐ,ఎస్ఐ తెలిపారు.గతంలో సైతం వీరిద్దరూ పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు.కేసును ఛేదించిన ఎస్ఐ నరేష్,కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు.

# రైతుల నుండి అభిప్రాయాన్ని సేకరించిన అధికారులు





మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

పిఎసిఎస్ మండల సీఈవో బాలస్వామి,పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ఆధ్వర్యంలో

బచ్చన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలి ఎవరెవరికి ఇవ్వాలి అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి ( డి సి ఓ)

రాజేందర్ పాల్గొని,రైతుల యొక్క అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రైతు ఎంత సాగు భూమి చేస్తే అంతా భూమికి రైతు భరోసా ఇవ్వాలని, గుట్టలకు, పడావున్న భూములకు, వెంచర్లకు రైతు భరోసా ఇవ్వకూడదని , అదేవిధంగా సన్న వడ్ల కు మరియు దొడ్డు వడ్లకు బోనస్ ఒకే విధంగా ఇవ్వాలని,10 ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు ,రైతు భరోసా రావడం లేదని దీనికి బదులుగా ఉచితంగా ఎరువులు ఇస్తే బాగుంటుందని,కౌలు రైతులకు లోన్లు ఇవ్వాలని కోరారు. ఎంపీపీ నాగజ్యోతి మాట్లాడుతూ"

5 ఎకరాల లోపు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని అలాగే కౌలు రైతులకు కూడా ఇవ్వాలని, ప్రభుత్వం అన్ని రకాల వడ్లకి బోనస్ ఇవ్వాలని అన్నారు. జిల్లా సహకార అధికారి ( డి సి ఓ) రాజేందర్ మాట్లాడుతూ మీ అభిప్రాయాలు అన్నింటిని సేకరించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక కమిటీ ఉంటుంది ఆ కమిటీ నిర్ణయం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది మేము మీ యొక్క అభిప్రాయాలను మాత్రమే పంపుతాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి అనిల్ కుమార్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్లు , రైతులు మొత్తం 50 మంది వరకు పాల్గొన్నారు.